ChimataMusic.com

# వగల రాణివి నీవె.. సొగసు కాడను నేనె!!

**చిత్రం: బందిపోటు (1963)**

**పాడినవారు: ఘంటసాల**

**గీతరచయిత: C నారాయణ రెడ్డి**

**సంగీతం: ఘంటసాల**

---

**పల్లవి:**

ఓహోహో.. ఒ ఓ..

ఓహోహో.. ఒ ఓ..

ఓహోహో.. ఓ ఓ..

వగల రాణివి నీవె.. సొగసు కాడను నేనె..

ఈడు కుదిరెను, జోడు కుదిరెను, మేడ దిగి రావే!!

వగల రాణివి నీవె.. సొగసు కాడను నేనె..

ఈడు కుదిరెను జోడు కుదిరెను మేడ దిగి రావే!!

**చరణం 1:**

పిండి వెన్నెల నీ కోసం.. పిల్ల తెమ్మెర నా కోసం..

పిండి వెన్నెల నీ కోసం.. పిల్ల తెమ్మెర నా కోసం..

రెండు కలసిన నిండు పున్నమి రేయి మన కోసం..

వగల రాణివి నీవె!!

ఓహోహో.. ఓ ఓ..

ఓహోహో.. ఓ ఓ..

ఓహోహో.. ఓ ఓ..

## చరణం 2:

ఓహోహో.. ఓ ఓ..

ఓహోహో.. ఓ ఓ..

దోర వయసు చినదాన.. కోర చూపుల నెరజాణ..

దోర వయసు చినదానా.. కోర చూపుల నెరజాణ..

బెదరుటెందుకు కదలు ముందుకు ప్రియుడనే గాన..

వగల రాణివి నీవె!!

## చరణం 3:

కోపమంతా పైపైనే.. చూపులన్ని నాపైనె.

కోపమంతా పైపైనే.. చూపులన్ని నాపైనె..

వరుని కౌగిట, ఒరిగినంతట కరగి పోదువులే..

వగల రాణివి నీవె.. సొగసు కాడను నేనె..

ఈడు కుదిరెను, జోడు కుదిరెను, తోడుగా రావే!!

వగల రాణివి నీవె!!

ఓహోహో.. ఒ ఓ..

ఓహోహో.. ఒ ఓ..

ఓహోహో.. ఓ ఓ..